క్లుప్తంగా

రక్తహీనతను నిర్మూలించాలి



ఆశా కార్యకర్తలతో డీఎంహెచ్‌ఓ పెంచలయ్య

రాపూరు: గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనతను నిర్మూలించాలని నెల్లూరు జిల్లా వైద్యాధికారి పెంచలయ్య అన్నారు. వేపినాపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్తం తక్కువగా ఉన్న గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇవ్వాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తలు గర్భిణులకు క్రమం తప్పకుండా ప్రతినెలా ఆరోగ్యకేంద్రాల్లో పరీక్షలు చేయించాలన్నారు. గర్భవతులను ప్రభుత్వ వైద్యశాలల్లో సుఖ ప్రసవం అయ్యేవరకు ఆశాలదే బాధ్యతన్నారు. ప్రతిఒక్కరూ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని చెప్పారు. కుష్టు, డెంగీ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. వైద్యులు సూర్యధర్మేంద్ర పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



బాలికలతో మాట్లాడుతున్న ఉషారాణి

రాపూరు: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సర్వశిక్షా అభియాన్ పీఓ ఉషారాణి పేర్కొన్నారు. రాపూరు మండలం కండలేరు డ్యాంలోని గురుకుల పాఠశాలలో మంగళవారం సబల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఏ పనిలోనైనా మగవారి కన్నా ఆడవారే ఎక్కువగా శ్రమించి అన్ని రంగాల్లో ముందుండి స్త్రీ అబల కాదు, సబలని నిరూపించాలని చెప్పారు. మహిళల పట్ల అనుచితంగా వ్యవహరిస్తే కఠిన శిక్షలు ఉన్నాయని చెప్పారు. బాలల సంరక్షణాధికారిణి సమత, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

గూడూరు: కానిస్టేబుల్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి శరీర దారుఢ్యంతోపాటు, అందుకు అవసరమైన వాటిలో విజయం సాధించేందుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్‌కేఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల విడుదలైన రాత పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు, అనంతరం జరగబోయే శరీర దారుఢ్య, ఇతర పరీక్షల్లో నైపుణ్యతను పెంపొందించుకునేందుకు స్థానిక ఎస్‌కేఆర్ కళాశాలలో వ్యాయామ అధ్యాపకులతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు సంబంధిత పత్రాలతో కళాశాలలోని వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్ పి.నారాయణ రాజును సంప్రదించి, పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9440487662 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

కలువాయి: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎంఈఓ ఎం.బాలకృష్ణారెడ్డి ఆదేశించారు. తోపుగుంట ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక అమలును మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం బైజూస్ ట్యాబ్స్ పాఠ్యాంశ నిర్వహణను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. బద్దెవోలు న్యూకాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రార్థనకు హాజరైన అనంతరం ఉపాధ్యాయుల పాఠ్యాంశ బోధన నిర్వహణను పరిశీలించారు. ఆయన వెంట సీఆర్‌పీ నాగేశ్వరరావు ఉన్నారు.

రెండు ట్రాక్టర్లు సీజ్

నాయుడుపేటటౌన్: మండల పరిధిలోని మర్లపల్లి సమీపంలో స్వర్ణముఖి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. రెండు ట్రాక్టర్‌లు నదిలోకి వెళ్లి ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడుతుండడంతో కొంతమంది గ్రామస్తులు నది వద్దకు వెళ్లి ట్రాక్టర్‌లను అడ్డుకున్నారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించి వారు వచ్చే వరకు ట్రాక్టర్‌లను తీసుకెళ్లకుండా అడ్డుగా కూర్చున్నారు. ఎస్‌ఐ శ్రీకాంత్, ఏఎస్‌ఐ విజయభాస్కర్ నది వద్దకు వెళ్లి రెండు ట్రాక్టర్‌లను సీజ్ చేశారు. డ్రైవర్లతో పాటు యాజమానులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నెల్లటూరు విద్యార్థిని ప్రతిభ



ప్రథమ బహుమతి అందుకుంటున్న హారిక

గూడూరురూరల్: నెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎ.హారిక సోమవారం శ్రీకాళహస్తిలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్ (వైజ్ఞానిక ప్రదర్శన)లో ప్రథమ బహుమతి పొంది తిరుపతి జిల్లా తరఫున రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈమేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థినిని టీచర్లు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు అభినందించారు. గైడ్ టీచర్‌గా వ్యవహరించిన గణిత ఉపాధ్యాయుడు ఎస్.రమేష్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా తరఫున ఈనెల 28న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎ.సుబ్రమణ్యం, మల్లీశ్వరి రోజూవారీ కూలీలని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహిస్తే శాస్త్రవేత్తలుగా అవుతారని పేర్కొన్నారు.

జగన్‌ను మళ్లీ గెలిపించుకుందాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

చిల్లకూరు: అసమానతలు తొలగించేలా రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అన్ని వర్గాల ప్రజలు ఒక కుటుంబంలా కలిసికట్టుగా మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. చిల్లకూరులోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో మంగళవారం మండలంలోని సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్లు, గృహ సారథులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. పార్టీ చేసే సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు ఎలా తీసుకెళ్లాలి, నేడు వలంటీర్ల ద్వారా ఎలా లబ్ధిపొందుతున్నారనే విషయాలను ప్రజలకు నేరుగా తెలియజేయాలని అన్నారు. పథకాలపై టీడీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తుంటే ప్రజల నుంచి సరైన స్పందన కనిపించడంలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే నేడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిగా రద్దు చేసేందుకు కూడా వెనకాడరని, ప్రతి కుటుంబాన్ని ప్రతిరోజూ కలిసి మాట్లాడేందుకు గృహసారథులను నియమించారన్నారు. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ముగ్గురు కలిసి ఆయా కుటుంబాలకు ఎలాంటి పథకాలు అందించి వారిలో భరోసా నింపాలనే విషయాలపై ఆలోచించాలని అన్నారు. అనంతరం పలువురు నాయకులు గృహసారథులకు దిశ నిర్దేశం చేశారు. మండల పార్టీ కన్వీనర్ అన్నంరెడ్డి పరంధామరెడ్డి, జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, గూడూరు ఏఎంసీ చైర్‌పర్సన్ ఓడూరు యమునమ్మ, మాజీ చైర్మన్ నల్లారెడ్డి రమేష్‌రెడ్డి, చిల్లకూరు పీఏసీఎస్ చైర్మన్ చేవూరు నాగరాజు, నేతలు ఓడూరు బాలక్రిష్ణారెడ్డి, వెదనపర్తి మనోజ్‌రెడ్డి, రాజనేని పిచ్చయ్య నాయుడు, చిట్టేటి నారాయణ, దిలీప్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసి గుర్తింపు పొందాలి



డక్కిలి: సమావేశంలో మాట్లాడుతున్న నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

డక్కిలి: రాబోయే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేసి గుర్తింపు పొందాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఏపీ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడాప్రాంగణంలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ముందుగా డక్కిలి మండలానికి వచ్చిన రాంకుమార్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన గృహసారథులు, వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు సమన్వయం చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేసి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషిచేయాలన్నారు. దివంగత మాజీ సీఎం జనార్దన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తానన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ అవినీతి రహితపాలన అందిస్తామని చెప్పారు. ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలుస్తారని చెప్పారు. ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం మా నమ్మకం నీవే జగన్ కిట్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి, విక్రమ సింహపురి ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ శంకరరెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్, నేతలు దశరథరామిరెడ్డి, రవీంద్రారెడ్డి, మునిరామ్‌రెడ్డి, నారాయణరెడ్డి, వేణునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి, చెంచయ్య, రాజమోహన్‌నాయుడు, ప్రభాకర్, మల్లికార్జునరెడ్డి, డీపీ యాదవ్, అరుణాచలం, రమణారెడ్డి, సురేష్‌రెడ్డి, బాలాయపల్లి జేసీఎస్ కన్వీనర్ వెంకట బంగారు ప్రసాద్ చౌదరి, వెంకటగిరి పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పేదలందరికీ సమన్యాయమే ధ్యేయం



పెరియవట్టులోని గిరిజనులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ: రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంతోపాటు ప్రతి ఒక్కరి సమస్యనూ పార్టీలు, కులమతాలకు అతీతంగా సమన్యాయం జరిగేలా చూడాలన్నదే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెరియవట్టు పంచాయతీలో ఎమ్మెల్యే రెండోరోజు పర్యటించారు. ఇంటింటికీ కిలివేటి వెళ్లి సంక్షేమ ఫలాల లబ్ధి బుక్‌లెట్లను అందజేశారు. కావలిమిట్ట గ్రామంలో ప్రజలు అడిగిన సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కిలివేటి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గిరిజనులు ఎమ్మెల్యేను కలువగా, వారిలో 40 మందికి జగనన్న ఇళ్లు మంజూరుకాగా ఆ ఇళ్లకు పునాదులు కట్టించేలా చెన్నైలోని దాతలతో మాట్లాడి ఎమ్మెల్యే ఒప్పించారు. ఎంపీపీ రఘురెడ్డి, సర్పంచ్ చిన్నప్పన్, ఎంపీటీసీలు రమేష్, సుధాకర్, నేతలు ఆర్ముగం, సుందర్‌రెడ్డి, జి. రత్నం మురుగన్, యువరాజ్, ఆళయ్య, మునుస్వామిరెడ్డి, శివారెడ్డి, తిరుమలైరెడ్డి, ఏజే ముగరున్‌రెడ్డి, రాజేంద్రన్, చంద్రన్, సీఐ వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

నాయుడుపేటటౌన్: పూడేరు సచివాలయం పరిధిలో బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మంగళవారం తెలిపారు. స్నేహపురి కాలనీ, రామారెడ్డి కండ్రిగ గ్రామాల్లో ఎమ్మెల్యే కిలివేటి పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు.

సేవలను వెంటనే అందించాలి



సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

నాయుడుపేటటౌన్ : సమస్యలపై సచివాలయాలకు వచ్చే వారితో స్నేహపూరితంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ సేవలను వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ ఉద్యోగులను కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశించారు. పట్టణంలోని భూపయ్య కాలనీ సచివాలయాన్ని మంగళవారం కమిషనర్ తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సమస్యలతో వచ్చే వారిపట్ల దురుసుగా వ్యవహరించరాదని వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు నివేదించి పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ మేనేజర్ ఎంకే ఖాజామొహిద్దీన్, ఆర్‌ఐ షాజహాన్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలి, రాబోయే 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పట్టణంలోని శేషసాయి కల్యాణమండపంలో మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టనన్ని సంక్షేమ పథకాలను తీసుకొచ్చి నిరుపేదలకు మంచి చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలను అందించే విషయంలో దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమచేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపనులు, జరగబోయే అభివృద్ధిపనులను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. టీడీపీ నేతలు కావాలనే మనపై బురదచల్లేందుకు అభివృద్ధి లేదని దుష్ప్రచారం చేస్తున్నారని, ఆ ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మనం చేసే పనులే నిలువెత్తు నిదర్శనాలుగా ఉన్నాయని చెప్పాలని అన్నారు. టీడీపీ, జనసేన నేతలు చెప్పే అబద్ధాలను నమ్మవద్దని, మళ్లీ ప్రజలు మెచ్చిన మన ప్రజాసంక్షేమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు నిరంతరం జనంతో మమేకమై పనిచేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పద్మామిల్టన్, చిన్ని సత్యనారాయణ, పట్టణపార్టీ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, పట్టణ సచివాలయ కన్వీనర్ శ్రీధర్, పార్టీ తుపాకులు ప్రసాద్, అలవల సురేష్, గోగుల తిరుపాల్, కౌన్సిలర్లు శరత్‌గౌడ్, విజయలక్ష్మి, బి.మహేశ్వర్, పి.మునిప్రసాద్, టి.సుశీల, మునీంద్ర, కోఆప్షన్ సభ్యులు ఫయాజ్, కె.బాబూరావు పాల్గొన్నారు.

ముత్యాలపాడులో భూముల పరిశీలన



చిల్లకూరు: భూములను పరిశీలిస్తున్న జేసీ బాలాజీ

చిల్లకూరు: మండలంలోని ముత్యాలపాడు రెవెన్యూ పరిధిలోని భూములను మంగళవారం జాయింట్ కలెక్టర్ బాలాజీ పరిశీలించారు. ముత్యాలపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 438లో ఉన్న భూములపై ఒక కుటుంబంలో వివాదాలు ఉన్నాయి. దీనిపై పలుమార్లు కలెక్టర్‌కు ఫిర్యాదులు అందడంతో వాటిని పరిశీలించేందుకు జేసీ వెళ్లారు. అనంతరం భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సర్వేయర్ ద్వారా భూములకు సంబంధించిన హద్దులను తనిఖీ చేసి ఇరువర్గాలతో చర్చించారు. గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్, తహసీల్దార్ స్వర్ణ, సర్వేయర్ మల్లికార్జునరావు, ఆర్‌ఐ రమ్యస్వాతి, వీఆర్‌ఓలు రమణయ్య, జగదీష్ పాల్గొన్నారు.

గ్రామసభలతో ప్రతిపాదనలు

తడ: అసైన్‌మెంట్ పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న పేదలకు పట్టాలు మంజూరు చేసేందుకు అర్హులైన పేదలను గ్రామసభల ద్వారా అసైన్‌మెంట్ కమిటీకి ప్రతిపాదనలు పంపేందుకు రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తహసీల్దార్ రామయ్య ఆధ్వర్యంలో మంగళవారం అండగుండాల, గ్రద్ధగుంట గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. అండగుండాలలో 14 సెంట్ల విస్తీర్ణంలో భూమికి 16 దరఖాస్తులు రాగా గ్రామసభ ఆమోదంతో వారి పేర్లను ఎంపిక చేశారు. అదేవిధంగా గ్రద్ధగుంట పంచాయతీలో 4.56 సెంట్ల భూమికి 6 దరఖాస్తులు రాగా వాటిని కూడా గ్రామసభ తీర్మానంతో ఆమోదించారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి



పాలచ్చూరు సచివాలయంలో ఆధార్ సేవలు

పెళ్లకూరు: మండలంలోని గ్రామ సచివాలయాల్లో ఆధార్‌సేవలు అందుబాటులోకి వచ్చాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సురేష్‌బాబు సూచించారు. మంగళవారం పాలచ్చూరు సచివాలయంలో ప్రత్యేక ఆధార్ క్యాంపును ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్ని సచివాలయాల్లో ఈనెల 10 వరకు ఆధార్‌ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

ముస్లిం మైనారిటీల ద్రోహి చంద్రబాబు



మాట్లాడుతున్న ముస్లిం మైనారిటీ నాయకులు

గూడూరు: ముస్లిం మైనారిటీల ద్రోహి చంద్రబాబు అని వక్ఫ్ బోర్డ్ జిల్లా ఉపాధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శులు గఫూర్, మగ్దూం పేర్కొన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ముస్లిం మైనారిటీలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం విజయవాడలో ఫారూఖ్ షుబిలీ నిర్వహించిన ఓ కార్యక్రమానికి బాబు హాజరయ్యారన్నారు. ఈ మేరకు షుబిలీకి చెందిన కొందరు, ప్రభుత్వంలో తాము వివక్షకు గురవుతున్నట్లు చెప్పారన్నారు. ఈ మేరకు చంద్రబాబు స్పందిస్తూ, టీడీపీ హయాంలో ముస్లింలకు, రక్షణతోపాటు సంక్షేమం కల్పించామనడం ఎంతో హాస్యాస్పదమన్నారు. ఫారూఖ్ షుబిలీ వైఖరి అందరికీ తెలిసిందేనన్నారు. టీడీపీ హయాంలో ముస్లింలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్‌లు కల్పించాకే, ముస్లింలు విద్యారంగంలోనూ, ఉద్యోగావకాశాలు పొంది ఆర్థికంగా స్థిరపడ్డారనేది ప్రతి ముస్లింకు తెలిసిన పచ్చి నిజమని వారు తెలిపారు. షబ్బీర్, అజీజ్‌ఖాన్, అల్తాఫ్, యస్దాని, కరీముల్లా, జలీల్, షాకీర్, యాసిన్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్‌ఐ

నాయుడుపేటటౌన్: వాహనాదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని సీఐ సీహెచ్ ప్రభాకర్‌రావు సూచించారు. గత రెండు రోజులుగా పట్టణంలో పలు కూడళ్ల వద్ద సీఐ సారథ్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. మంగళవారం పత్రాలు లేని 150కి పైగా ద్విచక్రవాహనదారులకు ఈ–చలానాలను విధించినట్లు తెలిపారు. వాహనాదారులు ఆర్‌సీలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ దగ్గర పెట్టుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహన యాజమానులపై కూడా కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐలు కృష్ణయ్య, వేణు హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుళ్లు రామ్మోహన్ రాజు, మధు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గెలిచేందుకు సైనికుల్లా పనిచేద్దాం



నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న నెల్లూరు రవీంద్రారెడ్డి

వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేందుకు పార్టీ శ్రేణులు అందరం సమన్వయంతో సైనికుల్లా పనిచేద్దామని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. పెంచలకోన మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో 200 మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులు మంగళవారం స్థానిక నేదురుమల్లి నివాసంలో రాంకుమార్‌రెడ్డిని కలిసి శాలువలో కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకు అతీతంగా గడిచిన మూడున్నారేళ్లుగా అర్హులకు అందరికీ సంక్షేమపథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిఒక్కరూ అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేసేలా సైనికుల్లా పనిచేద్దామని సూచించారు. వెలుగోను సర్పంచ్ నారాయణ, మల్లికార్జున్‌రెడ్డి, కండే శ్రీనివాసులు, ఈ.నరసింహులు, పి రమణారెడ్డి, శోభన్‌బాబు, మల్లికార్జున్, వేణుశెట్టి, కృష్ణప్రసాద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న కోసం సమష్టిగా పనిచేద్దాం

వాకాడు: రాబోవు ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా పనిచేస్తే జగనన్న అనుకున్నవిధంగా 175 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోవచ్చునని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆలయన వాకాడులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన మూడున్నరేళ్లలోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు వివిధ పథకాల ద్వారా పాతికేళ్ల భరోసా కల్పించారన్నారు. దీంతో ప్రజలు జగనన్న శాశ్వత ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు. విద్యానగర్ ఎన్‌బీకేఆర్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు రిపబ్లిక్ వేడుకల్లో ఢిల్లీ, విజయవాడ పరేడ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అభినందనలు అందుకున్న సందర్భంగా వారిని రాంకుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

వెంకటగిరి: ఆలయాల ట్రస్టుబోర్డు నియామకాల్లో నాయీబ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి స్థానం కల్పించడం గొప్ప పరిణామమని నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు జనార్దన్ తెలిపారు. స్థానిక నేదురుమల్లి బంగ్లాలో మంగళవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి నాయీబ్రాహ్మణుల సేవాసంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. సంఘం సభ్యులు బాలాజీ, వెంకటరత్నం, శివ, మణి కుమార్, వెంకటేష్, శ్రీనివాసులు, మునిరాజ, సుధాకర్, రమేష్, మణి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఉపాధిలో రూ.18.4 లక్షల అవినీతి



ప్రజావేదికలో మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసప్రసాద్

వెంకటగిరిరూరల్ : మండలంలో 2020–21, 2021–22 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనుల్లో రూ.18.4లక్షల మేరకు అవినీతి జరిగినట్లు అధికారులు తేల్చారు. ఈమేరకు సిబ్బంది నుంచి రికవరీకి డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. మండలంలోని 20 పంచాయతీల్లో 2020–21, 2021–22 ఆర్థిక సంవత్సరంలో రూ.16.5 కోట్లతో జరిగిన పనులకు సంబంధించి మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. అమ్మపాళెం పంచాయతీ పరిధిలో ఎఫ్‌ఏ అంకయ్య విధుల్లో నిర్లక్ష్యం, మస్టర్లలో ఫేక్ సంతకాలు పెట్టి డబ్బులు డ్రా చేసినట్లు రుజువు కావడంతో అంకయ్యను, సోమసానిగుంట పంచాయతీలో చనిపోయిన వ్యక్తిపై మస్టర్లు పెట్టి రూ.42వేలు వరకు నగదు డ్రాచేసిన సీఓ (కంప్యూటర్ ఆపరేటర్) మునికోటిని విధుల నుంచి పీడీ సస్పెండ్ చేశారు. పలు పంచాయతీల్లో జరిగిన పనుల్లో రూ.1,48,666 మేరకు అవకతవకలు జరిగినట్లు గుర్తించి, రూ.16వేలు జరిమానా విధించి రికవరీ చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ పనులకు సంబంధించి సిమెంట్ బస్తాల వివరాలు లెక్కలు తేలకపోవడంతో, వివరాలు సకాలంలో ఇవ్వని పక్షంలో రూ.16,76, 888 లక్షల నగదు రికవరీకి పీడీ ఆదేశించారు. డిస్ట్రిక్ విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఎంపీడీఓ కోటేశ్వరరావు, ఏపీఓ దీవ, సీఓ పుష్పకర్, ఎస్‌ఆర్‌పీ బాబ్జి, సోషల్ ఆడిట్ టీమ్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్ క్రికెట్ జట్టుకు అభినందన



జట్టు సభ్యులను అభినందిస్తున్న విజయకుమార్‌రెడ్డి

కోట: సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో నెల్లూరులో జరుగుతున్న ఎస్పీఎల్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో సీనియర్స్ విభాగంలో విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ జట్టు విజేతగా నిలిచిందని కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో విజేత జట్టు సభ్యులను కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, పీడీ మల్లిఖార్జున్‌రెడ్డి అభినందించారు. విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో స్పోవాసిస్ సంస్థ క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించిందని, కంపెనీ హెచ్‌ఆర్ కిషోర్ బీటెక్ ఫైనలియర్ విద్యార్థులకు ఆన్‌లైన్ కోడింగ్ పరీక్ష నిర్వహించారని డైరెక్టర్ పేర్కొన్నారు. కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కిషంధర్ పాల్గొన్నారు.

కుష్టువ్యాధిపై అవగాహన

వెంకటగిరిరూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏఎన్‌ఎంలు, ఆశాలు, హెల్త్ అసిస్టెంట్‌లకు సీహెచ్‌ఓ శశికళ, ఆరోగ్యకేంద్రం వైద్యులు శాంతికుమారి ఆధ్వర్యంలో బుధవారం కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు.